

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV


STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 203 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం, 23, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# పారదర్శక రాజకీయాలను పాతరేయండి!


- అవకాశవాదంతో అభివృద్ధి సాధ్యమేనా
- విమర్శలు ప్రతి విమర్శలు రాజకీయ వైరుధ్యాలు
- అభివృద్ధిపై లెక్కలు దాస్తున్న కేంద్రం
- తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర మంత్రుల పాత్ర పూర్తిగా శూన్యం
- తెలంగాణలో కుంటుపడుతున్న ప్రజాపాలన
- ప్రజల అభివృద్ధి కన్నా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తున్నారు
- పొద్దంతా విమర్శలు రాత్రంతా రహస్య మంతనాలు
- కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై పగబట్టింది
- దగాపడ్డ తెలంగాణ మోసపోతుంది
- ప్రజల మనోభావాలతో రాజకీయాలు ఆడుతున్నది వరు
- రాజకీయ ప్రధాన నేతలకు రాజకీయ చట్టాలు వర్తించవు
- డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ అభివృద్ధికి ఆటంకాలు ఎందుకు సృష్టించబడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం బిజెపితో కలిసి పని చేయడానికి వెనుకాడబోమని పలు బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రజలకు తెలియజేయడం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసమేనని తెలంగాణ ప్రజలు భావించారని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై మొదటి నుండి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రాంత ప్రజలు బిజెపి పార్టీకి ఎనిమిది ఎంపీ స్థానాలను గెలిపించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా క్రియాశీలక పాత్ర పోషించండని పార్లమెంటుకు పంపిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరుగురు ఎంపీలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని పెంపొందించాల్సింది పోయి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఇంతలా కుంటుపడుతున్న పట్టించుకోకుండా సొంత వ్యాపారాలు సొంత రాజకీయాలు వ్యక్తిగత అభివృద్ధిని పెంచి పోషించుకుంటూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజల్ని మోసగిస్తున్నారని హెచ్చరించారు.అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రితో సహా మంత్రులు ఎంపీలు ఇతర ప్రభుత్వ

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి
వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం
వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత
అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి
రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి
నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి
రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



7

## డబ్బులు లేక ఏ ఒక్కరూ చికిత్సకు దూరం కావద్దు

25 ఏళ్ల క్రితం ఓ సదాశయంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించాం
రజతోత్సవ వేడుకల్లో బసవతారకం చైర్మన్ బాలకృష్ణ
చంద్రబాబు, వెంకయ్య, ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల హాజరు



6

## నిరుద్యోగానికి తోడు..ఆర్థిక సమస్యలు

ఉరేసుకుని యువకుడు బలవన్మరణం

7

## సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



6



## ప్రజల్ని మోసగిస్తున్న ప్రధాన నేతలు

పలుకుబడి రాజకీయాల కోసమే పాకులాడుతున్నారు.
పైపైన ఎంత విమర్శలో లోనా అంత సన్నిహిత్యం.
తెలంగాణకు కేంద్రం సహకారం అందించడం లేదు.
తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి పార్టీల వ్యవహారాలపై పూర్తిగా అనుమానం వ్యక్తం అవుతుంది.
పట్టపగలే పగలతో కూడిన రాజకీయాలను ప్రేరేపిస్తున్నారు.
డాక్టర్, బరిగెల శివ విశ్లేషణ

6

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

**కోచింగ్ సెంటర్‌లో మంటలు..14మంది దుర్మరణం**
**తక్షణమే చర్యలకు దిగిన యూపి సిఎం యోగి**
**ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి**

**లక్నో,జూన్22(జై భీమ్ న్యూస్):**

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ౣ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. లఖ్‌నవూ కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాద స్థలాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం)లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత

**దేశ ప్రధాని కీర్ స్టార్మర్ పదవికి రాజీనామా**

**లండన్,జూన్22(జై భీమ్ న్యూస్):**

బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత నెలకొంది. ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ తన పదవికి రాజీనామా చేశారు. లేబర్ పార్టీ ఒత్తిడి వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పదవిలో ఉన్నంత కాలం విలువలకు కట్టుబడి పని చేసినట్లు తెలిపారు. తాజా పరిణామంతో బ్రిటన్‌లో దశాబ్ద కాలంలో తమ పదవులకు రాజీనామా చేసిన ప్రధానుల సంఖ్య ఆరుకి చేరింది. కీర్ స్టార్మర్ 2024లో బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ పేలవమైన ప్రదర్శన మాత్రమే ఇవ్వడం, మేకర్‌ఫీల్డ్ పార్లమెంటరీ ఉపఎన్నికలో బర్న్‌హామ్ ఘన విజయం సాధించడంతో స్టార్మర్ నాయకత్వంపై ప్రశ్నలు వస్తున్నాయి. ఎప్‌స్టీన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన స్నేహితుడు పీటర్ మాండెల్సన్‌ను అమెరికాలో యూకే రాయబారిగా నియమించాలనే స్టార్మర్ నిర్ణయంపైనా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను ప్రధాని పదవి నుంచి వైదొలగాలని సహచర మంత్రులతోపాటు సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై ఒత్తిడి పెరిగింది. అయినప్పటికీ తాను పదవి నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని వాదిస్తూ వచ్చిన స్టార్మర్.. తాజాగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, బ్రిటన్ ప్రధానిగా కీర్ స్టార్మర్ రాజీనామా చేస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వలసలు, ఇంధన విధానాల్లో వైఫల్యాలే అందుకు కారణమని తన పోస్టులో ఆయన పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియపై జర్నలిస్టుకు అవగాహన

## ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో సదస్సు

**హైదరాబాద్,జూన్ 22(జై భీమ్ న్యూస్):**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై జర్నలిస్టులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సహకారంతో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లిలోని మీడియా అకాడమీ ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించింది. కార్యక్రమానికి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం తరఫున స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి. చెన్నయ్య మరియు డి. చిరంజీవి, ఐటీ మేనేజర్ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్.ఐ.ఆర్ పక్రియపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా వారు ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం ఉద్దేశ్యం, అర్హులైన ఓటర్ల నమోదు, వివరాల సవరణ, మార్పులు, తొలగింపులు, ఇంటింటి సర్వే తదితర అంశాలపై విపులంగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ఎస్.ఐ.ఆర్‌కు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితాల ప్రాధాన్యత ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. జర్నలిస్టులు ఎస్.ఐ.ఆర్ పక్రియపై సమగ్ర అవగాహన పెంపొందించుకుని ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని సూచించారు.దవివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమం జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరంగా, సమాచారపూర్వకంగా సాగింది. కార్యక్రమంలో నాగులపల్లి వెంకటేశ్వరరావు, వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పారదర్శక రాజకీయాలను పాతరేయకండి

మొదటి పేజీ తరువాయి



ఉన్నతాధికారులు పలుమార్లు కేంద్ర ప్రభుత్వ మంత్రులను ప్రధానమంత్రిని హోం శాఖ మంత్రిని ఆర్థిక శాఖ మంత్రి ఇలా ప్రస్తావిస్తూ చాలా సందర్భాల్లో చాలా సార్లు కేంద్ర మంత్రులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని పదేపదే కోరుతున్నప్పటికీని కేంద్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం సహకరించడం లేదనేది స్పష్టంగా తేలిపోతుందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఎంపీలు మాత్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధిని కనపరచకపోవడం ఒకింద బాధాకరమన్నారు.పైగా ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు,తెలంగాణ బిజెపి నేతలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ ఒకరిపై మరొకరు అబండాలు వేసుకుంటూ రాజకీయ పార్టీల ఉనికిని దెబ్బతీస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు కల్పిస్తున్నారని సూటిగా నిలదీశారు.

**విభేదాలలో వివాదాస్పదాలు..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు మంత్రులు ప్రధాన నాయకులు ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిరోజు ఇతర పార్టీ నాయకులను దూషించడానికి విమర్శించడానికి నిందలు వేయడానికి ప్రత్యేకమైన సమయాలను కేటాయించుకుంటూ రోజువారి కార్యక్రమంలో భాగంగా విమర్శ ప్రతి విమర్శలు చేస్తుండడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నప్పటికీ ముఖ్య నేతలు ఒకరిని ఒకరు తిట్టుకుంటూనే రెప్పపాటులో కలిసిపోతూ అలింగనాలు చేసుకుంటుండడం తెలంగాణ ప్రజలకు పట్టిన రాజకీయ దరిద్రమన్నారు.మరోవైపు విపరీతంగా బూతులు తిట్టుకుంటూనే రెప్పపాటులో రాజకీయ పార్టీలు మారుతూ దానికి ప్రజాభివృద్ధి కోసం ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నామని డొంకతిరుగుడు సమాధానాలు చెబుతూ కాలం దాటేస్తున్నారని హెచ్చరించారు.రాజకీయాల్లో మాటకు కట్టుబడి మాటపై నిలబడి రాజకీయ పాలన కొనసాగించాలని నిజమైన ఆసక్తి నిజమైన ఆలోచన నిజమైన కట్టుబాటు నిజమైన విశ్వాసం నిజమైన మనోధైర్యం ఎంతమందికి ఉంటుందో తెలియదు గానీ రాజకీయాల్లో మాట తప్పడం అబద్ధాలు ఆడడం మోసగించడం దగుల్బాజీ మాటలు మాట్లాడడం ప్రజలను చీదరించుకోవడం రాజకీయ పదవులలో లెక్క లేనంత సంపాదించుకోవడం నమ్మిన ప్రజల్ని మోసగించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల మోసాలన్నీ రాజకీయాలతోనే సాధ్యమనే విధంగా నేటి పాలకుల తీరు కనబడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు.కేటీఆర్ కాళ్ళు మొక్కిన మైనంపల్లి ప్రస్తుతం ఎందుకలా బూతులు మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై విమర్శల వర్షం కురిపించిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే కలిసిపోయి కేంద్ర మంత్రి కలవడం వెనకాల రహస్య రాజకీయం ఏందంటూ తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రమాదం పొంచి ఉందని తెలుస్తున్నప్పటికిని రాజకీయ పాలకులతో పాటు కేంద్ర ప్రభుత్వ నాయకులు తెలంగాణ బిజెపి నేతలు రాజకీయ పదవులను కాపాడుకోవడం కోసం మాత్రమే తాపత్రయ పడుతున్నారు తప్ప నిజమైన రాజకీయాలను నిస్వార్థమైన రాజకీయాలను ప్రజలకు అందించే విధంగా ఏ మాత్రం జాగ్రత్త పడకపోవడం తెలంగాణ రాజకీయాలను దిగజార్చడమే అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వాలను ప్రజాప్రతినిధులను విమర్శిస్తున్న సాధారణ యువతను నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్లో వేయించి కొట్టిస్తూ వాళ్ళ జీవితంలో దేనికి పనికి రాకుండా చేస్తున్నారని హెచ్చరించారు.రాజకీయాల్లో పార్టీలు మారుతున్న దుగుల్బాజీగాల్లంతా రెప్పపాటులో పరిశు భ్రమైపోతుండగా జెండాలు పట్టి పార్టీలను పట్టుకొని నమ్మకంగా ఉంటున్న సాధారణ యువత మాత్రం ఎక్కడలేని కక్ష సాధింపులు ఎదుర్కొంటున్నారని సూటిగా చెప్పారు.అన్ని విధాల రాజకీయ పదవులు అనుభవించి అక్రమాస్తులు సంపాదించుకున్న రాజకీయ ద్రోహులు పార్టీలు మారుతుంటే అలాంటి రాజకీయ ద్రోహులను నమ్మి మోసపోయిన ప్రజలు మాత్రం ప్రభుత్వం మారిన సందర్భంలో రాజకీయ కక్షలను ఎదుర్కొంటున్నారని నేటి రాజకీయాల్లో మనోడెవడో మందోడెవడో మచ్చుకు కూడా దొరకనటువంటి దిక్కుమాలిన రాజకీయాలను నడుపుతున్నారని దానివల్ల ప్రజల మనోభావాలు ఎంతగానో వేదన పడుతున్నాయని గుర్తు చేశారు.రాజకీయాలకు పనికిరాని నేతలంతా పచ్చి బూతులతో రెచ్చిపోతున్నారని వాళ్ళందరికీ చక్కని ఉదాహరణగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని నిజమైన రాజకీయాలు అంటే నిజమైన ప్రజాసేవ అంటే నిజమైన అభివృద్ధి అంటే ఏ విధంగా ఉంటుందో నేర్చుకోవాలని హితువు పలికారు.ప్రజలను మోసగించినంత మాత్రాన గొప్పవాళ్ళమని అనుకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదు అంటూ హెచ్చరించారు.రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని పార్టీలు మారడం ప్రజాసేవ అంటూ తప్పించుకు తిరగడం కూడా సహజమేనని అలాంటివన్నీ ప్రస్తుత రాజకీయాల్లో లెక్కలేనంతగా పెరిగిపోతుండడం ఒకవైపు రాజకీయ నాయకుల స్వార్థపూరిత జీవితాలను బయటపెడుతూనే మరోవైపు రాజకీయ పార్టీల విలువలను దిగజారుస్తూ ఉన్నాయని తెలియజేస్తుందన్నారు.

**సర్ ప్రక్రియలో సందీపడుతున్న రాజకీయం..**

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు ఎంత వేగంగా మారిపోతున్నాయో తెలంగాణ ప్రజలకే అర్థం కాలేకుండా పోతుందని వివరించారు.సర్ ప్రక్రియ ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓట్ల శాతాన్ని తగ్గించి బీఆర్ఎస్ పార్టీ ఉనికిని దెబ్బ కొట్టాలని మరొక్కసారి ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కుట్రలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు.అందులో భాగంగానే ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగింపుపై బిజెపి నేతలు ద్వంద వైఖరితో కూడిన మాటలు మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణ ప్రజలకు ఏ విధమైనటువంటి ఖచ్చితమైన స్పష్టతను ఇవ్వకపోవడం ప్రజల మనోభావాలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లుగా ఉందన్నారు.మరోవైపు కర్ణాటక రాష్ట్రంలో హోం శాఖ మంత్రి ఆర్ఎస్ఎస్ పై ఏకదాటి ఉద్యమాన్ని కొనసాగిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో 12 సంవత్సరాలుగా ఎప్పుడూ లేనిది ఆర్ఎస్ఎస్ సంస్థల అభివృద్ధి విపరీతంగా పెరిగిపోతుందని దానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సంస్థల అభివృద్ధికి ప్రత్యక్షంగానే సహకరిస్తున్నట్లుగా వెల్లడవుతుందన్నారు.స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి విద్యా దశలో ఆర్ఎస్ఎస్ శాఖలో పని చేశానని పలు సందర్భాల్లో తెలియజేయడం ఆర్ఎస్ఎస్ భావజాలంపై ముఖ్యమంత్రి అభిమానం బయటపెడుతున్నట్లుగా ఉందన్నారు.దానివల్లనే తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ సంస్థ యజమానులు ఇతర మతాలపై ఇతర కులాలపై ఇతర ప్రజలపై విపరీతమైన దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వాటికి పూర్తిగా సహకరిస్తూ ఆయా శాఖల నిర్వహణకు బహిరంగంగానే మద్దతు ఇవ్వడాన్ని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు.అలాగైతే సీఎం రేవంత్ రెడ్డి జర్నలిజంలో కూడా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్నప్పుడు తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టుల మనోభావాలను ఎందుకు దెబ్బతీస్తున్నారని సూటిగా ప్రశ్నించారు.ఆర్ఎస్ఎస్ తో కలిసి పని చేసిన అనుభవంతో ఆర్ఎస్ఎస్ కు సహకరిస్తున్నప్పుడు జర్నలిజంలో పనిచేసినప్పుడు జర్నలిజానికి ఎందుకు సహకరించలేకపోతున్నాడని సూటిగా నిలదీశారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలపడుతున్న సందర్భంలో సర్ ప్రక్రియ రూపంలో తెలంగాణ రాష్ట్రంలో మరో విధమైన రాజకీయ నిలువ దోపిడి జరుగుతుందని సూటిగా స్పష్టంగా అర్థమవుతుందన్నారు.దేశవ్యాప్తంగా ఏఐసీసీ ప్రధాన నేత రాహుల్ గాంధీ జాతీయ ఎన్నికల కమిషన్ విధానం పై సర్ ప్రక్రియ విధానం పై నిరంతరంగా పోరాడుతుండగా వాటికి భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఇస్టా అయిష్టాలతో సంబంధం లేకుండా బిజెపి కాంగ్రెస్ ఒక్కటై సర్ ప్రక్రియ విధానాన్ని చక్కగా అమలుపరుస్తూ మరొకసారి బీఆర్ఎస్ పార్టీని ఓడించడానికి ఇప్పటినుండే మార్గాలను సిద్ధం చేసుకుంటున్నారని ఏదేమైనా రాజకీయవేడిలో రాజకీయ ప్రజా ప్రతినిధులు చేస్తున్న రాజకీయ కుటల మధ్యలో సాదారణ తెలంగాణ ప్రజలు బలైపోతున్నారని ఘాటుగా స్పందిస్తూ రాజకీయ శత్రువులుగా ఒకరినొకరు తిట్టుకుంటున్న నేతలందరూ సమయాన్ని బట్టి కలిసిపోతూ ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో జబర్దస్తీ గా తిరుగుతూ పార్టీ కండువాలు కప్పుకుంటూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను కాకుండా తెలంగాణ రాష్ట్ర సమాజాన్ని పూర్తిగా మోసగిస్తూ భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్య విలువలకు తీరని మచ్చుతునకలుగా నిలిచిపోతున్నారని హేళన చేశారు.పారదర్శక రాజకీయాల కోసం పాటుపడాల్సిన రాజకీయ నేతలు ఇంతటి రాజకీయ కుంపటిలో ఇరుక్కుపోతు ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత అనుభవిస్తున్నప్పటికీ మరొక అడ్డదారి కోసం వెతుక్కుంటున్నారే తప్ప ప్రజల మనోభావాలకు అనుగుణంగా పరిపాలన చేయలేకపోతున్నారని తెలంగాణ ప్రజలు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారన్నారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవలను సర్ ప్రక్రియ ముందు తాకట్టు పెడుతున్నారని ఎద్దేవ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**డా. గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**

**నూతనకల్(జై భీమ్ న్యూస్)**



నూతనకల్ మండలంలోని యడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో మన్యం ముత్తయ్య, దుండిగళ్ళ శీను, పిట్టల మనోజ్, వనం వెంకటేష్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డా. గాదరి కిశోర్ కుమార్ నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు మరియు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రేసు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బత్తుల విజయ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు, గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ, ఉప సర్పంచ్ భూలక్ష్మి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న, ప్రధాన కార్యదర్శి సంధ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ బడి చైర్మన్ కొరివి సైదులు, మాజీ వార్డ్ మెంబర్ గాజుల ఉపేందర్, సీనియర్ నాయకులు ఆకీటి యాదగిరి, తలారి జిన్నయ్య, గాజుల సుదర్శన్, మల్లెబోయిన ప్రవీణ్, గాజోని వెంకన్న, దుండిగాల భిక్షం, బంటు శ్రీను, మన్నెం ధర్మయ్య, భయ్యా సోమల్లు, బంటు హుస్సేన్, బొడ్డు మల్లేష్, బొడ్డు సైదులు, బయ్య గంగయ్య, తలారి వీరయ్య, వనం సైదులు, బయ్య ముత్తయ్య, గాజుల అమూర్తయ్య, తలారి దుర్గయ్య, ఏర్పుల వెంకన్న, బొప్పని ఎల్లయ్య, కట్ట సన్నీ, బొడ్డు వెంకటేష్, కారింగుల నవీన్ తదితరులు హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ఈ చేరికలు దోహదపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

# లోక్ అదాలత్ ద్వారా 10,922 కేసుల పరిష్కారం

**సైబర్ బాధితులకు రూ.1.17 కోట్లకు పైగా రిఫండ్‌కు కోర్టు ఆదేశాలు**

**పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, 22 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా మొత్తం 10,922 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ నేరాల బాధితులకు రూ. 1,17,95,706 రిఫండ్ మొత్తాన్ని అందజేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉన్న వివిధ రకాల కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. పరిష్కరించిన కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 1,880, డిజాస్టర్ మేనేజ్మెంట్ చట్టానికి సంబంధించిన కేసులు 2,864, ఈ-పెట్టి కేసులు 201, డ్రంకెన్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ చట్టానికి సంబంధించిన కేసులు 5,977, సైబర్ క్రైమ్ కేసులు 197 ఉన్నాయని వెల్లడించారు. సైబర్ నేరాలకు గురైన బాధితుల బ్యాంకు ఖాతాలకు సంబంధించి నిలుపుదల చేసిన రూ. 1.17 కోట్లకు పైగా మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోర్టు ఆదేశాలు జారీ చేయడం బాధితులకు ఊరటనిచ్చే అంశమని కమిషనర్ పేర్కొన్నారు. "రాజీ మార్గం రాజమార్గం" అని పేర్కొన్న సీపీ, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు త్వరితగతిన న్యాయం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవా సంస్థల అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కవితపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

**తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ హెచ్చరిక**

**వరంగల్, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దూషణలకు దిగడం కాంగ్రెస్ నాయకులకు అలవాటైందని పార్టీ నాయకులు విమర్శించారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఇన్‌చార్జి నడిపెల్లి వెంకటేశ్వరరావు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం, నాయకుడు చిలక ప్రవీణ్ మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం అనంతరం మొదటిసారిగా వరంగల్‌కు వచ్చిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత జెండా పండుగను విజయవంతం చేసి, వరంగల్‌కు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారని తెలిపారు. ఆ విషయాలను తట్టుకోలేక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగారని ఆరోపించారు. వరంగల్ మహానగర అభివృద్ధికి రూ. 5,300 కోట్ల నిధులు తీసుకొచ్చామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి నగరానికి ఒక్క రూపాయి కూడా రాలేదని విమర్శించారు. వరంగల్‌కు మాస్టర్ ప్లాన్ తీసుకొస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, దేవాదుల ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు పేరుతో గోదావరి నదిలోని ఇసుకను వందలాది లారీల ద్వారా తరలిస్తూ వేల కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం జరుగుతోందని, ఈ రవాణా కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడుతున్న భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని వెంచర్లు వేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని కూడా విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించిన నాయకులు, ప్రజాస్వామ్యంలో విమర్శలను స్వీకరించాలని సూచించారు. కల్వకుంట్ల కవితపై వ్యక్తిగత దూషణలు కొనసాగితే ప్రజల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని నడిపెల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం, చిలక ప్రవీణ్ సవాల్ విసిరారు. రానున్న రోజుల్లో వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి సుమన్ పటేల్, చిర్ర లలితకుమారి, చింత రమాదేవి, చిలక ప్రశాంత్, సతీష్, సోల్తి కిషోర్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ములుగు డివిజన్‌లో మొబైల్ డీటీఆర్ ట్రాలీ ప్రారంభం

**విద్యుత్ అంతరాయాల సమయంలో త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యం : ఎస్ఈ భిక్షపతి**

**ములుగు, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ములుగు సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్) ట్రాలీని సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) బి. భిక్షపతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు సాంకేతిక లోపాలు, ఓవర్‌లోడ్ లేదా ఇతర కారణాలతో ఫెయిల్ అయినప్పుడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడానికి కొంత సమయం అవసరమవుతుందని తెలిపారు. అలాంటి అత్యవసర పరిస్థితుల్లో వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఎక్కువసేపు నిలిచిపోకుండా ఉండేందుకు మొబైల్ డీటీఆర్ ట్రాలీని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ ట్రాలీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను అవసరమైన ప్రాంతాలకు తరలించి తాత్కాలికంగా అనుసంధానం చేయడం ద్వారా వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చని వివరించారు. ముఖ్యంగా ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలు, అటవీ ప్రాంతాలు, గిరిజన తండాల్లో విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మొబైల్ డీటీఆర్ ట్రాలీ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ సమయం గణనీయంగా తగ్గుతుందని, ఫలితంగా వినియోగదారులు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గుముఖం పడతాయని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) ములుగు కన్నా రాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) ఎన్. వేణుగోపాల్, ములుగు డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విద్యుత్ శాఖ సేవల్లో మరో ముందడుగుగా అధికారులు పేర్కొన్నారు.

# "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగస్వాములు కావాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**హన్మకొండ, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు వచ్చి "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. తల్లి పట్ల ప్రేమ, గౌరవానికి గుర్తుగా ఆమె పేరుతో ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించడం ద్వారా సమాజానికి స్ఫూర్తిదాయకమైన సందేశం అందించవచ్చని తెలిపారు. విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో ఒకటో తరగతి విద్యార్థుల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు వరకు అందరూ పాల్గొనవచ్చని చెప్పారు. తల్లి పేరుతో మొక్కను నాటి, ఆ మొక్కతో తీసుకున్న సెల్ఫీని సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే పాల్గొన్న వారికి డిజిటల్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లితో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్దఎత్తున విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, డీఆర్ఓ శ్రీనివాస్, డీఈఓ గిరిరాజ్ గౌడ్, జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ) కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస స్వామి, క్వాలిటీ కోఆర్డినేటర్ మన్మోహన్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# హసన్‌పర్తి పరిధిలో పోలీసుల విస్తృత తనిఖీలు

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం - ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్**







**హసన్‌పర్తి, 22 జూన్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నేషనల్ హైవే-563తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాయి. ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో కిరాణా దుకాణాలు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారం లేకుండా మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యం కాదని పేర్కొన్న ఆయన, తమ ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, సమాజాన్ని నాశనం చేసే ఈ దుష్ప్రవర్తనపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీస్ అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం: సీపీ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్, 22 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్ వ్యతిరేక వాల్ పోస్టర్లను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజులపాటు నిర్వహించనున్న డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలపై సీసీఆర్బీ ఏసీపీ డేవిడ్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడే సైనికులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ ఈగల్ ఫోర్స్ రూపొందించిన "ఐ ఆమ్ అన్ ఆంటీ - డ్రగ్స్ సోల్జర్" ఫోటో బూత్‌లో సీపీ ఫోటో దిగుతూ యువతకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీలు డేవిడ్ రాజు, జాన్ నర్సింహులు, వెంకటేష్, ఇన్‌స్పెక్టర్లు సంజీవ్‌రావు, దామెదార్ రెడ్డి, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధిష్టానం ఆశీస్సులతో ఎల్కతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా ముప్పు శ్రీనివాస్





ఎల్కతుర్తి, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామస్థాయి నుంచి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ కమిటీకి కొత్త నాయకత్వాన్ని పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముప్పు శ్రీనివాస్‌ను నియమిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా ముప్పు శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల హర్షధ్వానాల మధ్య ఘనంగా జరిగింది. ముప్పు శ్రీనివాస్ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన చూపిన కృషిని గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మండల అధ్యక్షుడిగా నియమితులైన అనంతరం ముప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ యువత, మహిళలు, రైతులు, కార్మికులను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందిస్తానన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీకి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తానన్నారు. ఈ నియామకంపై ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ముప్పు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడిగా ముప్పు శ్రీనివాస్‌కు గుర్తింపు ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ కార్యకలాపాలు మరింత విస్తృతమై గ్రామస్థాయిలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు వస్తుందని అభిప్రాయపడ్డారు. నియామక కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముప్పు శ్రీనివాస్‌ను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీలో హసన్‌పర్తి నేతలకు కీలక బాధ్యతలు

**ప్రధాన కార్యదర్శిగా బండ చంటి రెడ్డి.. జిల్లా కార్యదర్శిగా మాచర్ల మహేందర్ ప్రమాణ స్వీకారం**

హన్మకొండ, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)



కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం డీసీసీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న నాయకులకు జిల్లా కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించారు. హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ చంటి రెడ్డిని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించి ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాచర్ల మహేందర్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించి బాధ్యతలు అప్పగించారు. నూతనంగా నియమితులైన ఇద్దరు నాయకులకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి అభినందనలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బండ చంటి రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు శ్రమిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. మాచర్ల మహేందర్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేర్ దిలీప్ రాజు ఆధ్వర్యంలో బండ చంటి రెడ్డి, మాచర్ల మహేందర్‌లను ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హసన్‌పర్తి మండలానికి చెందిన ఇద్దరు నాయకులు జిల్లా కమిటీలో కీలక బాధ్యతలు పొందడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ అండ్ ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగిళ్లపల్లి తిరుపతి, సర్పంచుల ఫోరం జిల్లా కన్వీనర్ చల్లా రాకేష్ రెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర విజయ్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వట్టె శ్రీనివాస్ రెడ్డి, మడిపల్లి ఉపసర్పంచ్ ప్రదీప్, కిసాన్ సెల్ నాయకుడు చిర్ర విద్యాసాగర్, అనంతసాగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార్ యాదవ్, నాగిళ్ల భిక్షపతి, సుంకరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. హసన్‌పర్తి మండలానికి చెందిన నాయకులకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బండ చంటి రెడ్డి, మాచర్ల మహేందర్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు చెల్లించాలి.!!: ఎండీ సద్దాం హుస్సేన్



వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలందిస్తున్న వార్డు సభ్యులకు ప్రభుత్వం తక్షణమే నెలవారీ గౌరవ వేతనం చెల్లించాలని, దోమ మండలం గోదుగోనిపల్లి గ్రామ పంచాయతీ 8వ వార్డు సభ్యులు ఎండి సద్దాం హుస్సేన్ డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో అట్టడుగు స్థాయి ప్రజాప్రతినిధులైన వార్డు మెంబర్ల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు మరియు గ్రామాల్లో సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు ఇస్తున్న పాలకులు.. నిత్యం వార్డు సమస్యలపై పోరాడే తమను విస్మరించడం దారుణమన్నారు. పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రతి చిన్న సమస్యకు వార్డు ప్రజలు తమనే ఆశ్రయిస్తారని, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ సొంత పనులు కూడా చేసుకోలేక ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని అన్నారు, కావున ప్రభుత్వం స్పందించి త్వరితగతిన నెలవారీ గౌరవ వేతనాన్ని నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విద్యను బలపేతం చేయాలి: పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు





వరంగల్, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, రాష్ట్ర కార్యదర్శి పొదపంగి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తామని చెబుతూ, మరోవైపు విద్యా రంగ సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందిస్తారని ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో పాఠశాలలను మూసివేస్తామనడం సరికాదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మరుగుదొడ్లు లేని పాఠశాలల్లో అత్యవసరంగా వాటిని నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు నష్టం కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, సహాయ కార్యదర్శి ఆడవెల్లి అనిల్, నాయకులు పవన్ కృష్ణ, వంగేటి మోహన్, ఫర్హాన్, ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డీటీఓ వెంకన్న మృతి ఘటనపై విచారణకు ప్రభుత్వం ఆదేశాలు

హైద్రాబాద్, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Transport Department – Road Safety - Fatal Road incident near RTO Office, Chelpur, Bhupalpally District, resulting in the death of Sri M.Venkanna, District Transport Officer, while on duty – Constituting an Enquiry – Orders – Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (Tr.I) DEPARTMENT

G.O.Rt.No.346 Dated:22.06.2026

@@@

ORDER:

It has been reported that on 22.06.2026, at about 09:30 hrs, a fatal road incident occurred near the RTO Office, Chelpur in Bhupalpally District, resulting in the death of Sri M.Venkanna, District Transport Officer, while he was discharging his official duties, reportedly a coal-loaded lorry rammed over him. The death of Sri M.Venkanna, District Transport Officer, is a matter of serious concern to the Government. Having taken serious note of the incident, Government consider it necessary to cause a detailed enquiry to be conducted into the incident, to ascertain the facts and circumstances leading to the incident and to recommend measures for the safety of field officers and staff while performing enforcement duties on public roads.

2. Government, after careful examination of the matter, hereby order an Enquiry into the above incident and Sri M. Chandra Shekar Goud, Joint Transport Commissioner (RSC), O/o the Transport Commissioner, Hyderabad, is hereby appointed as the Enquiry Officer to enquire into the facts and circumstances of the fatal road incident that occurred near RTO Office, Chelpur, Bhupalpally District on 22.06.2026, resulting in the death of Sri M.Venkanna, District Transport Officer.

3. The Enquiry Officer shall submit a detailed Report on the incident to the Government, through the Transport Commissioner, Telangana State, Hyderabad, at the earliest.

4. The Enquiry Officer shall further report the suggested suitable measures, including changes to field enforcement protocols, safety equipment and standard operating procedures for vehicle interception and seizure operations on public roads to prevent recurrence of such incidents in future.

5. The Transport Commissioner, Telangana State, Hyderabad shall take further necessary action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Transport Commissioner, Telangana State, Hyderabad.
Sri M. Chandra Shekar Goud, Joint Transport Commissioner (RSC), O/o the Transport Commissioner, Hyderabad.
The District Collector, Bhupalpally District.
Copy to:
The PS to Prl. Secretary to Hon'ble Chief Minister.
The OSD to Hon'ble Minister (Transport & BCW).
The PS to Special Chief Secretary to Government, T,R&B Dept.
Sf/Sc.

//FORWARDED::BY ORDER//

భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ఎం. వెంకన్న మృతి చెందిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. రవాణా, రోడ్లు, భవనాల శాఖ జారీ చేసిన జీఓ ఆర్‌టీఓ నెం.346 ప్రకారం, జూన్ 22 ఉదయం సుమారు 9.30 గంటలకు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ ఢీకొనడంతో విధి నిర్వహణలో ఉన్న డీటీఓ వెంకన్న అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొంది. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి ప్రమాదానికి గల కారణాలు, పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (రోడ్ సేఫ్టీ సెల్)గా పనిచేస్తున్న ఎం. చంద్రశేఖర్ గౌడ్‌ను విచారణ అధికారిగా నియమించింది. ప్రమాదానికి దారితీసిన కారణాలను గుర్తించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఫీల్డ్ స్థాయిలో అమలవుతున్న విధానాలు, భద్రతా పరికరాల వినియోగం, వాహనాల తనిఖీలు, స్వాధీనం ప్రక్రియల సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక నివేదిక సమర్పించాలని సూచించింది. విచారణ పూర్తయిన అనంతరం నివేదికను రవాణా కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి వీలైనంత త్వరగా అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఘటనపై అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలంగాణ రవాణా కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. డీటీఓ వెంకన్న మృతి పట్ల రవాణా శాఖ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హన్మకొండ, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఆయనకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ పరస్పరం అభివాదాలు చేసుకుని కొద్దిసేపు ముచ్చటించారు. మర్యాదపూర్వక భేటీ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీ సాదర వాతావరణంలో కొనసాగగా, అధికారులు తదితరులు హాజరయ్యారు.

# వైద్యులకు మరో ఏడాది పాటు గ్రామీణ సేవను తప్పనిసరి చేయండి

**ఆరోగ్య శాఖ మంత్రి యు.టి. ఖాదర్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్**

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక ప్రభుత్వం మరియు ప్రభుత్వ కోటాల ద్వారా తక్కువ ఖర్చుతో వైద్య విద్య పొందిన వేలాది మంది ఎంబిబిఎస్ వైద్యులు కనీసం ఒక సంవత్సరం పాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించే కర్ణాటక వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరం. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత ఇప్పటికీ తీవ్రమైన సమస్యగా ఉంది, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తగిన ఆరోగ్య సేవలను పొందలేకపోతున్నారు. ఆర్థిక భారం, పోస్టుల కొరత, పరిపాలనా కారణాలను చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ సేవా విధానాన్ని బలహీనపరచడం ఆందోళనకరమైన పరిణామం. ప్రజల పన్నుల సొమ్ముతో వైద్య విద్య పొందిన వైద్యులు కనీసం ఒక సంవత్సరం పాటు సమాజానికి సేవ చేయడం చట్టబద్ధమైన మరియు ప్రజా ప్రయోజన చర్య. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ కొత్త ఆరోగ్య శాఖ మంత్రి యు.టి. ఖాదర్‌ను కోరారు. ఈ విషయంపై రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జగదీష్ వి. సదాం మాట్లాడుతూ, "కర్ణాటక హైకోర్టు కూడా గ్రామీణ సేవ యొక్క అసలు ఉద్దేశ్యాన్ని ప్రశ్నించలేదు. నిబంధనల ప్రచురణకు సంబంధించిన సాంకేతిక కారణాల వల్ల అది కేవలం కొంతమంది అభ్యర్థులకు మినహాయింపు ఇచ్చింది. అందువల్ల, గ్రామీణ సేవ యొక్క అవసరం ఈనాటికీ ఎప్పటిలాగే ఉంది. ఈనాడు, రాష్ట్రంలోని అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు మరియు తాలూకా ఆసుపత్రులు వైద్యుల కొరతతో ఉన్నాయి. దీని ఫలితంగా, గ్రామీణ ప్రాంతాల ప్రజలు చిన్నపాటి చికిత్సల కోసం కూడా నగరాలకు వెళ్లవలసి వస్తోంది. ఇది పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. మరోవైపు, గ్రామీణ సేవల్లో పనిచేస్తున్న వైద్యుల జీతాలు నెలల తరబడి ఆలస్యమయ్యాయని నివేదికలు వెలువడ్డాయి. ఆరోగ్యం వంటి అత్యంత ముఖ్యమైన రంగంలో పనిచేస్తున్న వైద్యులకు సకాలంలో జీతాలు చెల్లించలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మరియు పరిపాలనా వైఫల్యాన్ని చూపిస్తుంది. ఆరోగ్య రంగంలో ఇటువంటి నిర్లక్ష్యం వైద్యుల మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రజారోగ్య వ్యవస్థను కూడా బలహీనపరుస్తుంది. రాష్ట్రంలోని పేద, సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వానికి మొదటి



ప్రాధాన్యతగా ఉండాలి. కానీ వైద్యుల కొరత కారణంగా సామాన్య ప్రజల జీవితాలు నాశనమవుతున్నాయి." వైద్యుల కొరత, ఆరోగ్య మౌలిక సదుపాయాల కొరత మరియు సేవా వ్యవస్థలో లోపాలు. అనేక చోట్ల అత్యవసర చికిత్స అందకపోవడం వల్ల అమూల్యమైన ప్రాణాలు ప్రమాదంలో పడటం చాలా విచారకరమైన విషయం." కొత్త ఆరోగ్య శాఖ మంత్రి యు.టి. ఖాదర్ తక్షణమే జోక్యం చేసుకుని, ఎంబిబిఎస్ వైద్యులకు ఒక సంవత్సరం గ్రామీణ సేవను తప్పనిసరి చేయాలి. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. గ్రామీణ సేవలో ఉన్న వైద్యుల జీతాలు, భత్యాలు సకాలంలో చెల్లించాలి. పేద, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. ఆరోగ్య రంగానికి మరిన్ని నిధులు కేటాయించి ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి. రాష్ట్రంలోని కోట్లాది ప్రజల ఆరోగ్య హక్కును పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము," అని జగదీష్ వి. సదాం అన్నారు.

## సొంతగూటికి చేరిన మాజీ జడ్పిటిసి గజ్జల శ్రీరాములు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

25 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడిగా 19 సంవత్సరాలు మాజీ జడ్పిటిసి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పలు కీలకమైన పదవులను అలంకరించి ముఖ్య నాయకులలో ఒకరైన గజ్జల శ్రీరాములు గత సంవత్సరంలో కొన్ని కారణాలవల్ల బిజెపి పార్టీలో చేరడం జరిగింది అక్కడ పార్టీ పరిస్థితులు ఆదరణ సరిగా లేదని తిరిగి సోమవారం కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ కండువా కప్పుకొని సొంతగూటిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అందుకే తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరానని వివరించారు.

## బడంగ్‌పేటలో భారీ పేలుడు

**బెంగాల్‌కు చెందిన కార్మికుడి దుర్మరణం**

**రంగారెడ్డి,జూన్22(జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లాలోని బడంగ్‌పేట్ ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించడంతో ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడిని పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాకు చెందిన అనూప్ ప్రధాన్‌గా (43) గుర్తించారు. జీవనోపాధి కోసం మూడు రోజుల క్రితమే ఆయన బడంగ్‌పేట్‌కు వచ్చి ఓ డెకరేషన్ గోదాంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ ఘటన జరిగిన సమయంలో అనూప్ ప్రధాన్ చెత్త కుప్ప సమీపంలో ఉన్నాడు. ఆ సమయంలో చెత్తలో ఉన్న గుర్తుతెలియని పదార్థం ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. ఈ ఘటన తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో అనూప్ ప్రధాన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పేలుడు ప్రభావం తీవ్రంగా ఉండటంతో మృతుడి శరీర భాగాలు సుమారు 50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డాయి. చేతులు, కాళ్లు తునాతునకలైపోవడంతో ఘటనా స్థలం భయానకంగా మారింది. ఈ దృశ్యాలను చూసిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే మీర్‌పేట్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించిన పోలీసులు పేలుడుకు కారణమైన పదార్థం ఏమిటన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం పేలుడు ప్రమాదవశాత్తూ జరిగిందా, లేక చెత్త కుప్పలో పేలుడు పదార్థం ఉండటమే కారణమా అనే కోణాల్లో విచారణ చేపట్టారు. అవసరమైతే బాంబ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో మరిన్ని వివరాలు సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు ఫోరెన్సిక్ నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## యోగా ఆరోగ్యకరమైన జీవితాన్ని సాధ్యం చేస్తుంది

**ఎమ్మెల్యే మంజుల అరవింద లింబావళి**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

"యోగా మన భారతీయ సంస్కృతి, వారసత్వ సంపదకు ఒక అమూల్యమైన కానుక. యోగా, ప్రాణాయామం, సూర్య నమస్కారాలను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలరు,"అని బెంగళూరు నగరంలోని మహాదేవపుర నియోజకవర్గ ఎమ్మెల్యే మంజుల అరవింద లింబావళి అన్నారు. కాటమనల్లూరులోని మంజునాథ కళ్యాణ మండపంలో మహాదేవపుర బీజేపీ రూరల్ మండల నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో గుండెపోటు వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, శరీరం మరియు మనస్సు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా సాధన ఎంతో సహాయపడుతుంది. ప్రతిరోజూ కనీసం 30 నుండి 45 నిమిషాల పాటు యోగా, ప్రాణాయామం మరియు వివిధ ఆసనాలను సాధన చేయడం వల్ల శరీరానికి మంచి ఆక్సిజన్ సరఫరా అందుతుందని, అలాగే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందని ఆమె అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి ఫలితంగా జూన్ 21వ తేదీని ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన యోగాను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరూ చేతులు కలపాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామీణ మండల అధ్యక్షుడు హూడీ పిళ్ళప్ప, నాయకులు పాపన్న, అనిల్ దొడ్డబనహళ్లి, మంజునాథ్, లోకేష్, పవన్ రెడ్డి, విజయ గౌడ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతం లక్ష్యంగా కీలక నిర్ణయం

**సమాచార సేకరణకు పరిశీలకుల నియామకం**

**అమరావతి,జూన్22(జై భీమ్ న్యూస్):**

జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ, నాయకుల అభిప్రాయాల సేకరణ కోసం 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు సమాచార సేకరణ కమిటీ పరిశీలకులను నియమించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులు, జనసైనికులు, వీర మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఈ కమిటీలు పనిచేయనున్నాయి. పార్టీలో ఏ స్థాయి బాధ్యతలు చేపట్టాలనుకుంటున్నారో దరఖాస్తుదారుల అభిప్రాయాలను కూడా సేకరించనున్నాయి. ప్రతి పరిశీలకుడికి ముగ్గురు సీనియర్ నాయకులు, ముగ్గురు సాధకులు, 21 మంది సమన్వయకర్తలు సహకరించనున్నారు. సేకరించిన దరఖాస్తులను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించనుండగా, వాటిని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించనున్నారు. తుది నిర్ణయం పార్టీ అధ్యక్షుడిదేనని జనసేన స్పష్టం చేసింది. ఈ నెల 29వ తేదీ నుంచి సమాచార సేకరణ పక్రియ ప్రారంభం కానుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నారు. పార్టీ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించారు. వీరు స్థానిక స్థాయిలో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి కేంద్ర నాయకత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ నియామకాలతో పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని జనసేన వర్గాలు భావిస్తున్నాయి.

## మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ డా. సత్య శారద




**వరంగల్, 22 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పాల్గొన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణ, యువతలో అవగాహన కల్పించడం, విద్యాసంస్థల్లో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "నిషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు సంబంధించి అన్ని శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి పురోగతి నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం అనంతరం నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ డా. సత్య శారద ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తాత, ఏడాదిన్నర చిన్నారి దుర్మరణం

**విజయనగరం,జూన్22(జై భీమ్ న్యూస్):**

విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాత, ఏడాదిన్నర చిన్నారి మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. రాపాక కిశోర్, రాపాక ఉమామహేశ్వరి కుటుంబంతో కలిసి కారులో శ్రీకాకుళం నుంచి రాజమండ్రి వైపునకు బయలుదేరారు. మార్గంమధ్యలో వీరు ప్రయాణిస్తున్న కారు.. విజయనగం జిల్లా పోలిపల్లి జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్ దాటి రాంగ్ రూటులోకి ప్రవేశించింది. దీంతో ఎదురుగా వచ్చిన లారీని.. వీరి కారును బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కారులో ముందు సీటులో కూర్చున్న మన్యాల సూరిబాబు, ఒడిలో కూర్చున్న ఏడాదిన్నర చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ కారులో చిక్కుకోవడంతో యంత్రాల సాయంతో బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## నాంపల్లి కోర్టులో విచారణ

**వర్చువల్‌గా హాజరైన హీరో అల్లు అర్జున్**

**హైదరాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నాంపల్లి కోర్టు విచారణకు హీరో అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు నాంపల్లి కోర్టు అనుమతివ్వడంతో ముంబై నుంచి వర్చువల్‌గా అల్లు అర్జున్ అటెండ్ అయ్యారు. ఈ కేసులో మిగిలిన నిందితులు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఏ 11 గా పోలీసులు చేర్చిన విషయం తెలిసిందే. ఈరోజు(సోమవారం) ఉదయం సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ వ్యక్తిగతంగా కోర్టు ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. సినిమా షూటింగ్‌ల కారణంగా అర్జున్ ముంబైలో ఉన్నారని, అక్కడి నుంచి వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది మెమో దాఖలు చేయగా.. అందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో ఈరోజు మధ్యాహ్నం నాంపల్లి కోర్టు ముందు అల్లు అర్జున్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా హాజరయ్యారు. దీన్ని కూడా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసు తదుపరి విచారణను నాంపల్లి కోర్టు జులై 6కు వాయిదా వేసింది. ఆరోజు కూడా కోర్టుకు అల్లు అర్జున్ వ్యక్తిగతంగా హాజరుకానున్నారా లేక వర్చువల్‌గానే అటెండ్ అవుతారా అనేది చూడాల్సి ఉంది.

## ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

**నల్లగొండ,జూన్22(జై భీమ్ న్యూస్):**

నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# డబ్బులు లేక ఏ ఒక్కరూ చికిత్సకు దూరం కావద్దు

**25 ఏళ్ల క్రిలం ఓ సదాశయంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించాం**

**రజతోత్సవ వేడుకల్లో బసవతారకం ఛైర్మన్ బాలకృష్ణ**

**చంద్రబాబు, వెంకయ్య, ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల హాజరు**

**హైదరాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్) :**



పేదలకు అండగా ఉండాలనే లక్ష్యంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభమైందని ఆసుపత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రోజుకి 35 నుంచి 40 శస్త్రచికిత్సలు చేస్తున్నామని.. వేలాది మందికి ఇది ఓ ఆశాకిరణమని చెప్పారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి రజతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్రమంత్రులు అనుప్రియ పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్, తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, ఏపీ మంత్రి సత్యకుమార్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. నటుడిగా, ఎమ్మెల్యేగా కాదు.. ఓ కొడుకుగా మీ ముందు నిలుచున్నా. మా అమ్మ బసవతారకం క్యాన్సర్ బారిన పడినప్పుడు ఎంతో బాధపడ్డాం. డబ్బు ఉంది కాబట్టి గట్టిగా పోరాడగలిగాం. డబ్బు లేని వారు ఈ వ్యాధితో ఎలా పోరాడుతారని మా అమ్మ ప్రశ్నించారు. అప్పుడే ఈ ట్రస్ట్ ఏర్పాటు ఆలోచన వచ్చింది. 3.75 లక్షల మందికి ఓపీ సేవలు అందించాం. బాధతో ఆసుపత్రికి వచ్చే వారు నవ్వుతూ తిరిగి వెళ్లాలి అనేదే మా ఉద్దేశం. భారత్‌లోనే మొట్టమొదటి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రం అప్పట్లో ప్రారంభించాం. ప్రభుత్వాలు మాకు ఎంతగానో సహకరించాయి. ఎన్నో సంస్థలు, ఎందరో దాతలు ఈ ప్రయాణంలో మాకు అండగా నిలిచారు. ఏ ఒక్క రోగి కూడా డబ్బు లేక క్యాన్సర్ చికిత్సకు దూరం కాకూడదు. 25 ఏళ్ల క్రితం చేసిన ప్రమాణాన్ని నిలబెట్టుకున్నాం.. భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తాం. హైదరాబాద్‌లో సేవలు మరింత విస్తరిస్తాం అని బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు- పురందేశ్వరి దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ, సినీనటి గౌతమి తదితరులు పాల్గొన్నారు. రజతోత్సవ వేడుకల సందర్భంగా ఆస్పత్రి ప్రస్థానం, వైద్య సేవలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. క్యాన్సర్ చికిత్స రంగంలో ఆస్పత్రి అందిస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అతిథులు అభినందించారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

**కీలక నిర్ణయాలపై చర్చించే అవకాశం**

**అమరావతి,జూన్22(జై భీమ్ న్యూస్) :**

సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళశారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఇప్పటికే ఆమోదించిన పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. మొత్తం రూ.30,515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించే అవకాశం ఉండగా, వీటి ద్వారా రాష్ట్రంలో 29,677 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా 10 సంస్థల ఏర్పాటుకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాష్ట్రంలో సాంకేతిక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన నిధుల విడుదలపై కూడా మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక, కేబినెట్ అజెండా ముగిసిన అనంతరం కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సమగ్రంగా వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు దిశానిర్దేశర చేయనున్నట్లు తెలుస్తోంది.

# మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం

**ఆరుగురు ఉద్ధవ్ ఎంపిలు శిందే వర్గంలో చేరిక**

**ముంబయి,జూన్22(జై భీమ్ న్యూస్):**

మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ)కు చెందిన ఆరుగురు ఎంపీలు శిందే నేతృత్వంలోని శివసేనలో చేరారు. దీంతో గడిచిన కొన్ని రోజులుగా శివసేన (యూబీటీ)లో చీలికపై జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. 'ఆరు పులులు (ఎంపీలనుద్దేశించి) ఇప్పుడు అసలైన శివసేన ఫ్యామిలీలోకి వచ్చాయి. వారికి స్వాగతం. ఆపరేషన్ టైగర్ విజయవంతమైంది' అని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే ప్రకటించారు. శిందే క్యాంప్‌లో చేరిన ఎంపీల్లో ఓం రాజే నింబాల్కర్, సంజయ్ దిన పాటిల్, సంజయ్ జాదవ్, సంజయ్ దేశ్‌ముఖ్, నగేష్ పాటిల్ అష్టికర్, బౌసాహెబ్ వక్చౌరే ఉన్నారు. మొత్తం 9 మంది ఎంపీల్లో ఆరుగురు శిందే క్యాంప్‌లో చేరడంతో పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. నాలుగేళ్ల క్రితం 2022 జూన్ 22న 40 మంది ఎమ్మెల్యేలు తమతో వచ్చారన్న శిందే.. ఇప్పుడు ఏకంగా 'సిక్స్' కొట్టామని పేర్కొన్నారు. శివసేన రెండో విడత విస్తరణ ప్రణాళికగా ఈ చేరికను అభివర్ణించారు. మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే ఇటీవల దిల్లీలో పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయగా.. కేవలం ముగ్గురు ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. దీంతో శివసేనలో మరోసారి చీలిక ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే కొన్ని రోజులుగా అధికార, విపక్ష కూటముల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ తాజాగా ఆరుగురు ఎంపీలు శిందే క్యాంప్‌లో ప్రత్యక్షమయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందడం లేదన్న కారణంతోనే తాము పార్టీ మారుతున్నట్లు రెబల్ ఎంపీలు చెప్పుకొచ్చారు.

# ప్రజల్ని మోసగిస్తున్న ప్రధాన నేతలు





**పలుకుబడి రాజకీయాల కోసమే పాకులాడుతున్నారు.**

**పైపైన ఎంత విమర్శలో లోనా అంత సన్నిహిత్యం.**

**తెలంగాణకు కేంద్రం సహకారం అందించడం లేదు.**

**తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి పార్టీల వ్యవహారాలపై పూర్తిగా అనుమానం వ్యక్తం అవుతుంది.**

**పట్టపగలే పగలతో కూడిన రాజకీయాలను ప్రేరేపిస్తున్నారు.**

**డాక్టర్, బరిగెల శివ విశ్లేషణ**

**హైదరాబాద్ జై భీమ్ డిస్క్:-**

“నిన్న విమర్శలు... నేడు ఆలింగనాలు..! ఇదేనా తెలంగాణ రాజకీయాల అసలు రూపం?” కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదే కిషన్ రెడ్డిని ఢిల్లీలో కలవడం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తున్న అవకాశవాద రాజకీయాలకు నిదర్శనంగా కనిపిస్తోంది. ప్రజల ముందు ఒక మాట, రాజకీయ అవసరాల కోసం మరో మాట మాట్లాడటం నేటి రాజకీయ నాయకులకు అలవాటుగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆరోపణలు నిజమైతే సమావేశాలు ఎందుకు? సమావేశాలు అవసరమైతే గత !ఆరోపణలకు సమాధానం ఏమిటి? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. !సిద్ధాంతాలు, విలువలు, ప్రజా ప్రయోజనాలు పక్కనపెట్టి కేవలం రాజకీయ లాభనష్టాలే ప్రధానంగా మారితే ప్రజాస్వామ్యం బలహీనపడే ప్రమాదం ఉంది. తెలంగాణ రాజకీయాలు ప్రజల సమస్యల పరిష్కారం వైపు కాకుండా పరస్పర విమర్శలు, అవసరాల రాజకీయాల వైపు సాగుతున్నాయనే అభిప్రాయం బలపడుతోంది. “రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని నాయకులు చెబుతారు. కానీ ప్రజలను శాశ్వతంగా మర్చిపోతారని అనుకోవడం వారి పొరపాటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, సరైన సమయంలో తీర్పు కూడా ఇస్తారు.” - డాక్టర్, బరిగెల శివ, ఫౌండర్ ఛైర్మన్, జై భీమ్ టీవీ & జై భీమ్ దినపత్రిక.

# ప్రత్యామ్నాయ పంటల విత్తనాలపై ప్రత్యేక దృష్టి

**2,601 రైతు వేదికల్లో జూన్ 23 నుండి 30 వరకు నిర్వహణ**

**ఒకే వేదికపై రైతులకు నాణ్యమైన విత్తనాలు**

**రైతులకు అందుబాటులో అన్నిరకాల విత్తనాలు**

**అందుబాటులో నానో యూరియా, నానో డీఏపీ**

**ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవగాహన**

**హైదరాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వర్షాభావ పరిస్థితులను తట్టుకునే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో పప్పు జాతి పంటలను, నూనె గింజ పంటలను, చిరుధాన్యాలు. కూరగాయ పంటల సాగును రైతులను ప్రోత్సహించే దిశగా రైతులకు ఆయా పంటలకు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై అందుబాటులో ఉంచుటకు ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలలో ఈనెల 23వ తేదీ నుండి 30 తేదీ వరకు విత్తన మేళాలు నిర్వహించనుంది. ల్గ÷తులు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ పంటల ధ్రువీకరించిన విత్తనాలను సరసమైన ధరలకు కొనుగోలు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందేలా వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. విత్తన మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్య పంటల విత్తనాలతో పాటు నువ్వులు, వేరుశెనగ వంటి నూనె గింజల పంటల విత్తనాలు, వివిధ రకాల చిరుధాన్యాలు, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయి. అలాగే సమగ్ర పోషక యాజమాన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతుల కొనుగోలుకు అందుబాటులో ఉంచుతున్నారు. ల్గ÷తుల అభిరుచులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని హెచ్‌ఎంటీ సోనా వంటి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు.÷త్తన మేళాల సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ, శాస్త్రవేత్తలు రైతులకు విత్తనాల ఎంపిక, విత్తన శు ద్ధి, సమగ్ర పంట యాజమాన్యం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అంతేకాకుండా ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపికపై కూడా రైతులకు మార్గదర్శకాలు అందించనున్నారు. విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐఏఎస్ కోరారు.

## సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

**జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు**

**ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,జూన్ 22(జై భీమ్ న్యూస్):**

రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కారించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

# ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సేవలు

**దాతలతో కలిసి పీ4 కింద తోపుడు బండ్ల పంపిణీ**

**లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్ 22(జై భీమ్ న్యూస్):**

పేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని.. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ.. దాతలతో కలిసి సమకూర్చిన 20 తోపుడుబండ్లను సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ లక్ష్మీశ లబ్ధిదారులకు అందజేశారు. డా. మాధవ్, డా. అపర్ణ, డా. సృజనల కుటుంబం పది బండ్లను సమకూర్చగా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. జి.సమరం మరో పది బండ్లను సమకూర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పేదలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పీ?4 కార్యక్రమం కింద తోపుడు బండ్లను సమకూర్చడం ఆనందంగా ఉందని.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వం ధ్యేయమని.. ఈ బృహత్తర కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అనేది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి నిరంతరం అండగా నిలుస్తోందని కలెక్టర్ ప్రశంసించారు. పీ?4 కార్యక్రమం ద్వారా అందించిన తోపుడు బండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు, సభ్యులు బలరాం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

**ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి**
**వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం**
**వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత**
**అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి**
**రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి**
**నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి**
**రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇదివరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్/బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ–వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు. వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్–కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వర్షపాతం నమోదయ్యే ఆరెంజ్ అలర్ట్ సమయంలో ఇఇలు క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండగా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సెంటర్ కు ఈ వర్షాకాలంలో రోజువారీ పరిస్థితుల నివేదికలు తప్పనిసరిగా సమర్పించాలని, నష్టం జరగకపోయినా 'నిల్ రిపోర్ట్' ఇవ్వాలని ఆదేశించారు. ఫీల్డ్ సిబ్బందికి ప్రత్యేక అనుమతి లేకుండా సెలవులు మంజూరు చేయరాదని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# నేడు పులివెందుకు రానున్న జగన్

**మూడ్రోజుల పాటు ఇక్కడే మకాం**

**కడప,జూన్22(జై భీమ్ న్యూస్):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు పులివెందులలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకోవడంతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. తన పర్యటనలో భాగంగా ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు వైఎస్ జగన్ పులివెందులకు చేరుకోనున్నారు. అనంతరం భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. రాత్రికి పులివెందులలోని తన నివాసంలో బస చేయనున్నారు. ఇక, 24వ తేదీ ఉదయం 9 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరి వేముల మండలం భూమయ్యగారిపల్లెకు చేరుకోనున్నారు. అక్కడ గట్టు లక్ష్మీనరసింహ స్వామి వారి నూతన దేవాలయ ప్రారంభోత్సవ మహోత్సవాల్లో పాల్గొంటారు. ఆలయ కార్యక్రమాలు ముగిసిన అనంతరం తిరిగి పులివెందుల క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. అనంతరం రాత్రికి పులివెందులలోని తన నివాసంలో బస చేస్తారు. మరోవైపు, 25వ తేదీ ఉదయం 8 గంటలకు పులివెందుల నుంచి తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో ప్రజలను కలుసుకోవడంతో పాటు స్థానిక సమస్యలపై కూడా ఆరా తీసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# అభివృద్ధి పేరుతో అవినీతికి పెద్దపీట

**అమరావతిలో అవినీతికే తాము వ్యతిరేకం**
**ఎంపి మిధున్ రెడ్డి ఘాటు విమర్శలు**

**మదనపల్లి,జూన్22(జై భీమ్ న్యూస్):**

అమరావతి అభివృద్ధికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, అక్కడ జరిగే అవినీతికే వ్యతిరేకమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. మదనపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. మదనపల్లిని జిల్లాగా ప్రకటించడం తప్ప అభివృద్ధి పరంగా ఎలాంటి పురోగతి లేదని ఆయన ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో మంజూరైన మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తయితే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. మదనపల్లె టౌన్ బ్యాంక్‌లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించిన మిథున్ రెడ్డి, ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నేతలే సమాచారం అందించారని తెలిపారు. దీంతో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు, భూకబ్జాలు, కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను చైతన్యపరుస్తామని ఆయన అన్నారు. అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే ప్రభుత్వం వైఎస్ జగన్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం తప్ప సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. డీఎస్సీ పరీక్షల వ్యవహారంపై కూడా మిథున్ రెడ్డి స్పందించారు. మొదటి ర్యాంక్ సాధించిన అభ్యర్థిని పక్కన పెట్టడంతోనే లీకేజీ వ్యవహారం బయటపడిందని అన్నారు. పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించాల్సిన పరిస్థితిలో అడ్డదారుల్లో ఉద్యోగాలు పొందడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. డీఎస్సీ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మామిడి రైతులు కూటమి ప్రభుత్వ హయాంలో తీవ్రంగా నష్టపోయారని మిథున్ రెడ్డి ఆరోపించారు. రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. అలాగే ఆక్వా రైతులకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యాం.. ఇంటింటా సంక్షోభం

**ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన**
**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు**

**హనుమకొండ,జూన్22(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్ధాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎపిలో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

**అప్రమత్తం చేసిన విపత్తు నిర్వహణ శాఖ**

**అమరావతి,జూన్22(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగుపాటు ముప్పు ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్, బహిరంగ ప్రదేశాల్లో నిలబడవద్దని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బట్టలు ఆరేస్తుండా విద్యుత్ షాక్

**భార్యాభర్తలు మృతి**

**నిజామాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్):**

నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగడంలో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బోధన్ మండలం ఉట్‌పల్లి గ్రామానికి చెందిన దంపతులు రత్నావత్ సంజీవ్(45), జ్యోతి (41) బట్టలు ఉతికి ఆరేస్తుండగా బట్టలు ఆరవేసే తీగకు కరెంట్ వైర్లు తగిలి విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో విద్యుదాఘాతానికి గురై వారిద్దరూ అక్కడే దుర్మరణం చెందారు. వారి ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. భార్యాభర్తల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇసుక క్వారీ మార్చాలంటూ కలెక్టర్‌కు వినతి

**కరీంనగర్,జూన్22(జై భీమ్ న్యూస్):**

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి పేరుమీద ఉన్న ఇసుక క్వారీని కొండపాకకు మార్చాలని కొండపాక ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కరీంనగర్ కలెక్టర్ చిత్రామిశ్రాను కోరారు. ఈ మేరకు వారు సోమవారం ప్రజావాణి కలెక్టర్ చిత్రమిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపాక రెవెన్యూ పరిధిలోని మానేరువాగుపై ఇసుక క్వారీ ఏర్పాటు చేసి పోతిరెడ్డిపల్లి పేరు మీద నడుపుతున్నారని అన్నారు. దీంతో కొండపాక గ్రామస్తులమైన తాము ఉపాధి కోల్పోతున్నామని, పోతిరెడ్డిపల్లి నుండి కొండపాక పేరుమీద మార్చి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూరెళ్ల కుమార్, వార్డు సభ్యులు దాట్ల శ్రీనివాస్, కత్తి సురేష్, కొలుగూరి రాజేశ్, కే తిరుపతి, నల్లగాశ కుమారస్వామి, కాసర్ల అనిల్, పాల్గొన్నారు.

# నిరుద్యోగానికి తోడు..ఆర్థిక సమస్యలు

**ఉరేసుకుని యువకుడు బలవన్మరణం**

**నిజామాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్):**

ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగం లభించకపోవడం, ఉండడానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఓ యువకుడు మనస్థాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన దోమ్మటి నితిన్ గౌడ్ (27) తమ గ్రామంలో సొంత ఇల్లు లేకపోవడం, అలాగే ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగం లభించకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. కాగా సోమవారం లోంక గుడి కి వెళ్తున్నానని ఇంటి నుండి తన ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అనంతరం లోంక తండా దాటిన తర్వాత రోడ్డుపై తన బైకు నిలిపి సమీప అటవీ ప్రాంతంలో టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# బోధన్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల నిరసన

**మూడు నెలలయినా సమావేశం పెట్టనందుకు ఆవేదన**

**నిజామాబాద్,జూన్22(జై భీమ్ న్యూస్):**

బోధన్ పట్టణంలోని మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటై ముడు నెలలు గడుస్తున్నా సమావేశం నిర్వహించడం లేదని బోధన్ మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాజ్ అలీ ఆధ్వర్యంలో ఎంఐఎం కౌన్సిలర్లు కార్యాలయం ఆవరణలో టెంట్ వేసి కుర్చీలలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పాలక వర్గం ఏర్పాటై మూడునెలలు పూర్తయినా నెలవారీ సమావేశాలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు కూడా స్పందించడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు విన్నవించామని ఆయన స్పందించకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ లో సమావేశాలు నిర్వహించని కారణంగానా తామే కార్యాలయం ఆవరణలో టెంట్, కుర్చీలు వేసి అధికారులను ఆహ్వానించామన్నారు. అధికారులు ఇక్కడకు కూడా రాక పోవడంతో తమ సమస్యలతో కూడిన వినతిపత్రం ఖాళీ కుర్చీకి అందచేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారుల వైఫల్యం కారణంగా సమస్యల పరిష్కారం లో వార్డుల్లో ప్రజలకు ఏం చెప్పాలో తెలియక వార్డుల్లో తిరగడం కూడా మానివేశామని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ సమావేశాలు నిర్వహించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు హెచ్చరించారు.


# పిల్లకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యా యత్నం

**పిల్లలు మృతి...చావు బతుకల్లో తల్లి**

**ఖమ్మం,జూన్22(జై భీమ్ న్యూస్) :**

స్వగ్రామానికి మకాం మార్చే విషయంలో భర్తతో ఓ భార్య పడిన ఘర్షణ చివరికి వారి పిల్లల ప్రాణాలను తీసేదాకా వెళ్లిన ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు .. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుర్రాలపాడుకు చెందిన బొబ్బిలి లింగరాజు, స్వాతి దంపతులు కొద్ది నెలలుగా ఖమ్మం త్రీటౌన్ గాంధీనగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి వేదక్‌కుమార్ (7), తనీశ్ (4) అనే కుమారులున్నారు. లింగరాజు ఓ సెల్‌ఫోన్ షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా షాపు నడుపలేనని, ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకోవాలని లింగరాజుకు సెల్‌ఫోన్ షాపు యజమాని చెప్పాడు. లింగరాజు ఇదే విషయాన్ని భార్యకు చెప్పాడు. స్వగ్రామానికి వెళ్లి వేరే పని చూసుకుందామని చెప్పగా భార్య స్వాతి నిరాకరించింది. ఇదే విషయమై రెండు రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్తపై కోపం పెంచుకున్న భార్య.. శనివారం లింగరాజు ఇంట్లో లేని సమయం చూసి.. బిస్కెట్లకు ఎలుకలమందు పూసి పిల్లలకు తినిపించింది. అనంతరం ఏమీ తెలియనట్టు భర్తకు ఫోన్ చేసింది. పిల్లలకు వాంతులు అవుతున్నాయని, త్వరగా ఇంటికి రావాలని చెప్పింది. దీంతో హుటాహుటిన ఓ మెడికల్ షాపునకు వెళ్లిన లింగరాజు.. వాంతులు తగ్గేందుకు ఓ సిరప్ తీసుకొని ఇంటికి వచ్చాడు. పిల్లలకు తాగించి పడుకోబెట్టాడు. విష ప్రభావంతో పెద్ద కుమారుడు వేదక్‌కుమార్ నిద్రలోనే కన్నుమూశాడు. చిన్న కుమారుడు తనీశ్‌కు ఆదివారం ఉదయం వాంతులు కావడంతో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మరణించాడు. పిల్లల పరిస్థితి విషమిస్తున్న తరుణంలో స్వాతి సైతం ఎలుకలమందు తినడంతో స్థానికులు ఆమెను దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. ఖమ్మం త్రీటౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. ఫాదర్స్‌డే రోజున ఓ తండ్రి తన పిల్లలను కోల్పోవడం విషాదాన్ని మిగిల్చింది.

## నా కెరీర్‌కు థియేటరే పునాది.. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం అదే: విజయ్ దేవరకొండ



**నటనపై తన ఆసక్తిని రంగస్థలంపైనే కనుగొన్నానన్న విజయ్**

**కెరీర్ ప్రారంభంలో ఎలాంటి అవకాశం వచ్చినా చేసేవాడినని వెల్లడి**

**నటుడిగా, వ్యక్తిగా తనను థియేటర్ తీర్చిదిద్దిందని వ్యాఖ్య**

**భార్య రష్మికతో కలిసి 'రణబాలి' చిత్రంలో నటిస్తున్న విజయ్**

ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు. చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎణ ఇ శౌర్యవ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.

## చిరు-బాబీ సినిమా.. హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభం

**మెగా 158 రెండో షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం**

**ఇటీవలే పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్ పూర్తి చేసిన చిత్రబృందం**


**చిత్రీకరణ శరవేగంగా జరుగుతోందని వెల్లడించిన నిర్మాతలు**

**చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం**

**కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో యాక్షన్ ఎంటర్‌టైనర్**

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మెగా158 చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. ఇటీవలే పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, సోమవారం నుంచి హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్ షురూ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది."పొల్లాచ్చిలోని అందమైన లొకేషన్ల నుంచి మరో భారీ ఘట్టంలోకి అడుగుపెట్టాం. మెగా158 రెండో షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. మెగాస్టార్ ప్రతి షాట్‌ను అద్భుతంగా, ప్రతి సన్నివేశాన్ని ఓ వేడుకలా మలుస్తున్నారు" అని చిత్రబృందం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ చిత్రానికి 'ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్‌ను కూడా జోడించారు.గత వారమే ఈ సినిమా తొలి షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో పూర్తయిన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇటీవలే ఈ చిత్రంలోకి నటి అనసూర రాజన్‌ను స్వాగతించారు.విజయవంతమైన 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్' ఫేమ్ విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా కోసం చిరంజీవి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియో ఇటీవలే విడుదలై అభిమానుల్లో ఆసక్తిని పెంచింది.






## బాక్సాఫీస్ వద్ద సమంత హవా.. 3 రోజుల్లో 'మా ఇంటి బంగారం' కలెక్షన్లు ఎంతంటే?

**సమంత 'మా ఇంటి బంగారం'కు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు**

**తొలి మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 43 కోట్లకు పైగా గ్రాస్**

**నిన్న అత్యధికంగా రూ. 15 కోట్ల కలెక్షన్లు**

**త్వరలోనే రూ. 50 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం**

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ నెల 19న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 43 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. 'బ్లాక్‌బస్టర్ బంగారం' అని పేర్కొంటూ విడుదల చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. విడుదలైన తొలి రోజైన శుక్రవారం ఈ సినిమా రూ. 13.15 కోట్ల గ్రాస్ రాబట్టింది. రెండు రోజులు ముగిసేసరికి వసూళ్లు రూ. 28 కోట్లను దాటాయి. ఇక, వీకెండ్‌లో చివరి రోజైన ఆదివారం నాడు కలెక్షన్లు మరింత పెరిగాయి. ఒక్క ఆదివారమే ఏకంగా రూ. 15 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న వసూళ్ల సరళిని బట్టి చూస్తే, ఈ చిత్రం త్వరలోనే రూ. 50 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.ఫ్యామిలీ క్రైమ్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందినీ రెడ్డి దర్శకత్వం వహించారు. సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో చిత్రయూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM